కల్తీ మద్యం కేసులో కోర్టుకు జనార్దన్‌రావు

నిందితులను కోర్టుకు తీసుకువస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-తంబళ్లపల్లె : రాష్ట్రంలో సంచలనం రేపిన ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఎ1గా ఉన్న జనార్దన్‌రావుతో పాటు మరో ముగ్గురిని తంబళ్లపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు శుక్రవారం హాజరుపరిచారు. జనార్దన్‌రావుతో పాటు ముగ్గురిని పోలీసులు పి టి వారెంట్‌పై తంబళ్లపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయాధికారి ఉమర్ ఫరూక్ ఎదుట హాజరుపరిచారు. మరొకరిని తంబళ్లపల్లె కోర్టుకు తీసుకొచ్చారు. కాగా నకిలీ మద్యం కేసులో నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న నలుగురిని శుక్రవారం తంబళ్లపల్లె జెసిజె కోర్టుకు తరలించిన విషయం తెలిసిందే. వారిలో ఎ1 జనార్దన్‌రావు, ఎ27 శ్రీనివాసరావు, ఎ28 రమేష్ బాబు, ఎ29 అల్లాబక్షులను పిటి వారెంట్‌పై తంబళ్లపల్లె కోర్టులో హాజరుపరిచారు. తంబళ్లపల్లె జెసిజె కోర్టు న్యాయాధికారి ఉమర్ ఫరూక్ వారికి 15 రోజుల రిమాండ్ విధించారు. నలుగురిని రిమాండ్ నిమిత్తం మదనపల్లె సబ్ జైలుకు తరలించారు.

మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు

- కలెక్టర్ నిశాంత్ కుమార్

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్‌పి ధీరజ్

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మాదకద్రవ్యాల జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్‌పి ధీరజ్ కునుబిల్లితో కలిసి కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మత్తుమందుల విక్రయాలను కట్టడి చేసే విషయంలో భాగంగా జిల్లాలోని మెడికల్ షాపు యజమానులు డాక్టర్ చీటీ లేకుండా నార్కోటిక్ మందులను, టపెంటాడోల్ టాబ్లెట్లను విక్రయించవద్దని తెలిపారు. వైద్యాధికారులు నార్కోటిక్ మందులను షాపుల వారు విక్రయం చేయడం తరచూగా తనిఖీలు నిర్వహించి, తనిఖీల లోపాలను గుర్తించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు ఆదేశించారు. బస్సు, రైల్వే స్టేషన్లలో పార్సిల్ సర్వీసుల ద్వారా ఎలాంటి మాదకద్రవ్యాల రవాణా జరగకుండా తరచూ పర్యవేక్షించాలన్నారు. బస్సులు, రైల్వే ప్రయాణించే వారిలో ఎవరైనా గంజాయి తీసుకున్నట్లు గుర్తిస్తే వెంటనే సమాచారాన్ని పోలీస్ అధికారులకు తెలియజేయాలని, ప్రతిరోజు తనిఖీ లు నిర్వహించే విధంగా చూడాలని ఆర్‌పిఎఫ్ రైల్వే అధికారులను ఆదేశించారు. కాలేజీ, పాఠశాల ప్రిన్సిపల్ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులతో ఈగల్ క్లబ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలను విద్యాశాఖ, పోలీస్ శాఖ వారు సమన్వయం చేసుకుని ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎస్‌పి ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ యాంటీ డ్రగ్స్‌పై జిల్లాలో ఇప్పటివరకు 2560 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అందులో గ్రామాలలో 1940, పాఠశాలలు, కళాశాలలో 620 కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమాన్ని గ్రామాలలో 60 స్కూళ్లు, కాలేజీలలో 155 అవగాహన కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. అక్టోబర్ 10 నుండి నవంబర్ 28 వరకు జిల్లా మొత్తంలో 7 గంజాయి కేసులు పెట్టామని, 63.515 కిలోలు సీజ్ చేశామన్నారు. 52 మంది నిందితులను గుర్తించామని, వారిలో 27 మంది అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు. మాదకద్రవ్య దుర్వినియోగ నివారణకు డాగ్స్ స్క్వాడ్ ద్వారా రోజు వారి తనిఖీలు చేపట్టమన్నారు. పాఠశాల ప్రాంగణానికి 100 మీటర్ల దూరంలో ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ నిర్వహించామన్నారు. సిసిటివి, డ్రోన్ల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. అవగాహన కార్యక్రమాలను మరిన్ని పెంచేందుకు కృషి చేస్తామన్నారు. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికత ఉపయోగించుకుని డ్రోన్ల ద్వారా మారుమూల ప్రాంతాలలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను గుర్తించి వాటిని అరికట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. గంజాయి కలిగిన చాక్లెట్లు ఆయుర్వేద జీర్ణ క్యాండిలుగా కొన్నిచోట్ల విక్రయిస్తున్నారని వీటిని నగర శివారు ప్రాంతాలలో విక్రయించడం బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ నుండి వచ్చినవారు వినియోగిస్తున్నారని వీటిపై ప్రజలు యువతి యువకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం డ్రగ్స్ గంజాయి నేరం, డ్రగ్స్ వద్దు స్కిల్ ముద్దు, డ్రగ్స్ వద్దు బ్రో, వివిధ రకాల పోస్టర్లను కలెక్టర్, ఎస్‌పి, ఇతర అధికారులు ఆవిష్కరించారు. సమావేశంలో జెసి ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, రాయచోటి ఆర్‌డిఒ శ్రీనివాస్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు, జిల్లా అటవీ శాఖ అధికారి, రాయచోటి, మదనపల్లె మున్సిపల్ కమిషనర్లు, డిఎంహెచ్‌ఒ, డిఇఒ, వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి, డిఎస్‌పి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి ప్రాజెక్టు పనులు వేగవంతం : జెసి

ప్రజాశక్తి-రాయచోటి

జలజీవన్ మిషన్ ద్వారా రాయచోటి, పీలేరు, తంబళ్లపల్లి నియోజకవర్గాల్లోని 18 మండలాలకు తాగునీటి సరఫరా ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జలజీవన్ మిషన్ ప్రాజెక్టుపై గ్రామీణ నీటి సరఫరా, రెవెన్యూ, రహదారులు, భవనాలు, తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశాన్ని ప్రారంభిస్తూ జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి సతీష్ జల జీవన్ మిషన్ ప్రాజెక్టులో భాగంగా పీలేరు, తంబళ్లపల్లి, రాయచోటి నియోజకవర్గాల్లోని 18 మండలాలకు తాగునీటి సరఫరా ప్రాజెక్టు మొదటి విడత ఏప్రిల్ 2025లో ప్రారంభమైందని ప్రాజెక్టు పనులు వివిధ దశలలో ఉన్నాయన్నారు. ఈ ప్రాజెక్టు మొదటి విడతలో 18 మండలాలలో 241 గ్రామ పంచాయతీలకు నీటి సరఫరా అందిస్తామని పేర్కొన్నారు. మొదటి విడతలో గండికోట రిజర్వాయర్ ద్వారా 1.683 టిఎంసిల నీటిని, వెలిగల్లు రిజర్వాయర్ ద్వారా 0.175 టిఎంసిల నీటిని కరువు ప్రాంతాలకు అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ గండికోట, వెలిగల్లు రిజర్వాయర్ల ద్వారా కరువు ప్రాంతాలకు తాగునీటిని అందించడం కోసం రూ.2370 కోట్లతో ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రారంభించిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు 2027 అక్టోబర్ కల్లా పూర్తి చేసే విధంగా చర్యలు చర్యలు వేగవంతం చేయాలని పేరొకన్నారు. ప్రాజెక్టు వేగవంతం కోసం అన్ని శాఖల వారు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భూ సేకరణ పనులలో పెండింగ్ పనుల వేగవంతం కోసం రెవెన్యూ శాఖ రామిరెడ్డి సర్వే శాఖ కోసం సహకరించాలని ఆదేశించారు. అటవీ శాఖ నీటి పారుదల శాఖ రహదారులు, భవనాల శాఖల అధికారులు గ్రామీణ నీటి సరఫరా శాఖతో సమన్వయం చేసుకొని పనులను వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి, రాయచోటి ఆర్‌డిఒ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారి సతీష్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెసి ఆదర్శ్ రాజేంద్రన్

అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే

ప్రజాశక్తి - రాయచోటి అర్బన్

సమాజంలోని బడుగు, బలహీన, అణగారి వర్గాల ఆశాజ్యోతి బాబా జ్యోతిరావు పూలే అని మున్సిపల్ ఛైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాష, వైఎస్‌ఆర్‌సిపి బిసి సెల్ అధికార ప్రతినిధి శిబ్యాల విజయభాస్కర్‌అన్నారు. శుక్రవారం ఉదయం పట్టణంలోని వైఎస్‌ఆర్‌సిపి జిల్లా కార్యాలయంలో జ్యోతిరావుపూలే 135వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం జాతీయరహదారి లోని జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషిచేసిన గొప్పవ్యక్తి పూలే అన్నారు. ఆయన్ను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలంటూ కోరారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సిపి బిసి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు నాగరాజ యాదవ్, మాజీ ఎంపిపి నాగభూషణం, మాజీ ఎంపిటిసి శివయ్య, నేతలు సంజీవయ్య, బుజ్జి బాబు, నాగేంద్ర,అంజయ్య, జగదీష్, శివకుమార్, మైనార్టీ నేతలు కొత్తపల్లె ఇంతియాజ్, ఖదీర్, సాదిక్ పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** భారతదేశ ప్రథమ సామాజిక తత్వవేత్త, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా అణచివేతకు గురవుతున్న ప్రజలకు ఆత్మస్థైర్యం నింపి వారి హక్కుల కోసం నిరంతరం కృషిచేసిన సామాజిక విప్లవకారుడ జ్యోతిరావుపూలే అని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాలమోహన్ పేర్కొన్నారు. శుక్రవారం బాస్ కార్యాలయంలో పూలే వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బాస్ నాయకులు గంగాధర్, పెద్దపాలెం రవిశంకర్, గంపల వెంకట రమణ, తలారి కృష్ణ, బడికాయల పల్లి నర్సి, క్రాంతి పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** అణగారిన వర్గాల ఆరాధ్య దేవుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని సిబి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విజయభాస్కర్ పేర్కొన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు రమణ, గురుస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కృష్ణ, రవి ఆచారి, నాయకులు జయచంద్ర నాయుడు, బసయ్య, వెంకట రమణ, పుల్లయ్య పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** స్థానిక జ్యోతి చౌక్ వద్ద సిఐ గోపాల్‌రెడ్డి, సిబ్బంది గంగాధర్, సురేష్ పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బాస్ సింగన్న, బాస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సచిన్, నక్కా మహేష్, జర్రపల్లి రామంజి, దేవరింటి కుమార, బంగారు వెంకటరమణ, పాగొండ సమీవుల్లా, సిద్ధప్ప నాయుడు, షఫీ, బీరంగి గోపి, రాధ, పూల వెంకటేష్, గంగన్న, రవి, దేరంగుల ఓబులేసు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

మహేంద్రన్‌ను సన్మానిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-రాజంపేట

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఎఐసిసి పరిశీలకులు మహేంద్రన్, అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల భాస్కర్ తెలిపారు. శుక్రవారం జికెఎస్‌ఆర్ కల్యాణమండపంలో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు 'సంఘటన్ సృజన్ అభియాన్' (సంస్థాగత నిర్మాణ కార్యక్రమం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. రాజంపేట పార్లమెంటు పరిధిలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయాలని పేర్కొన్నారు. సంస్థాగత నిర్మాణంలో భాగంగా రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడిగా ఆసక్తి కలిగిన పార్టీ నాయకులు నుంచి దరఖాస్తులను స్వీకరించి నియోజకవర్గాల వారీగా సమీక్షలు చేసి పార్టీని జిల్లాలో అన్ని విధాల ముందుకు తీసుకెళ్లేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని చెప్పారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బాధ్యులు పూల భాస్కర్ డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తు సమర్పించారు. కార్యక్రమంలో రాజంపేట మండల అధ్యక్షులు మహదేవయ్య, పట్టణ అధ్యక్షుడు కనిశెట్టి నరేష్, నందలూరు మండల అధ్యక్షులు రాజబోయిన రమేష్, ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు సింహాద్రి, సిద్ధవటం మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్, వీరబల్లి మండల అధ్యక్షులు రెడ్డి రాజు, సుండుపల్లి మండల అధ్యక్షులు సల్మాన్, శివ నాయుడు, గంప జనార్ధన్, రాముడు పాల్గొన్నారు.

ప్రతి రైతుకూ అగ్రి టెక్నాలజీని వివరించాలి : జెడిఎ

ప్రజాశక్తి-రామాపురం : గ్రామాల్లోని ప్రతి రైతుకూ అగ్రి టెక్నాలజీ గురించి తెలియజేయాలని జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ పేర్కొన్నారు. మండలంలోని చిట్లూరు గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ రైతన్న నీకోసం కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. రైతు సేవ కేంద్రం పరిధిలో ప్రతి రైతు ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి వ్యవసాయం అనుబంధ శాఖలపై తెలియజేసిన సందేశాన్ని వివరించాలన్నారు. కార్యక్రమం శనివారం వరకు నిర్వహించాలన్నారు. రైతులకు వ్యవసాయం అనుబంధ శాఖల ద్వారా అందజేస్తున్న ప్రతి స్కీంను తెలియజేయాలని చెప్పారు. పంటల సాగు పద్ధతిలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు, రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకాన్ని, అధిక దిగుబడులు సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరించాలన్నారు. రైతుల వద్ద ఉన్న స్మార్ట్ ఫోన్లో ఎపి ఎఐఎంఎస్ యాప్‌ను డౌన్లోడ్ చేసి ఇవ్వాలన్నారు. సమాజంలో మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు చేసే పద్ధతులను మార్చుకోవాలని సూచించారు. అధిక దిగుబడును ఇచ్చే పంటలు చిరుధాన్యాలైన రాగులు సజ్జలు జొన్నలు కొర్రలు సాగు చేసే విధంగా ప్రకృతి వ్యవసాయం పద్ధతులు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని నాగమణి రైతు సేవ కేంద్రం సిబ్బంది రైతులు ప్రజలు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ప్రజాశక్తి - రాయచోటి : జిల్లాలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ (08561-293006) ఏర్పాటు చేసినట్టుగా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు సిబ్బంది ఉండేలా ఏర్పాట్లు చేశామని, సహాయక చర్యల కోసం కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

ఛాంపియన్స్‌గా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ జట్టు

క్రికెట్ లీగ్ విజేత రాయల్ ఛాలెంజర్స్

ప్రజాశక్తి -మదనపల్లె అర్బన్

విజయ భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల చైర్మెన్ డాక్టర్ ఎన్. సేతు ఆదేశాలతో ప్రిన్సిపల్ నిశ్చిత సేతు ఆధ్వర్యంలో స్థానిక జిఆర్టిఇ గ్రౌండ్‌లో రెండు రోజుల పాటూ నిర్వహించిన ఉత్కంఠ భరిత క్రికెట్ లీగ్‌లో రాయల్ చాలెంజర్స్ విజేతలుగా నిలిచారు. క్వాలిఫైయింగ్‌లో ఎనిమిది టీములు పాల్గొనగా రాయల్ చాలెంజర్స్, విక్టరీ స్ట్రైకర్స్, రాయల్ ఎంపరర్స్, క్లాసిక్ నైట్స్ జట్లు సెమీ ఫైనల్‌కు చేరుకున్నాయి. వీటిలో రాయల్ చాలెంజర్స్, విక్టరీ స్ట్రైకర్స్‌తో తలపడి విజయం సాధించింది. రాయల్ ఎంపరర్స్ పై క్లాసిక్ నైట్స్ టీం విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. ఫైనల్‌లో రాయల్ చాలెంజర్స్ నిర్ణీత 10 ఓవర్లలో 112 పరుగులు చేయగా, సంతోష్ 49 పరుగులతో రాణించాడు. లక్ష్య చేధనలో క్లాసిక్ నైట్స్ టీం 82 పరుగులు మాత్రమే సాధించడంతో రాయల్ చాలెంజర్స్ విజయం సాధించింది. విన్నర్, రన్నర్ జట్లకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా, డాక్టర్ ఎన్. సేతు, ప్రిన్సిపల్ నిశ్చిత, బిటి కళాశాల ప్రిన్సిపల్ మలిగి రాఘవరెడ్డితో కలసి ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గెలుపోటములు సహజమని క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ ఇంత చక్కగా రాణించిన క్రీడాకారులందరికీ అభినందనలు తెలియజేశారు.

ఎన్ఎఆర్ఎల్‌ను సందర్శిస్తున్న విద్యార్థులు

ఎన్ఎఆర్ఎల్‌ను సందర్శించిన 'మిట్స్' విద్యార్థులు

ప్రజాశక్తి-మదనపల్లె టౌన్

మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, మిట్స్ డీమ్డ్ టు యూనివర్శిటీలో మూడవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా, మిట్స్ స్టూడెంట్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో తిరుపతి, గాదంకి లోని నేషనల్ అట్మాస్ఫియరిక్ రీసెర్చ్ లాబొరేటరీ (ఎన్ఎఆర్ఎల్)ను సందర్శించారు. ఈ సందర్భంగా మిట్స్ కళాశాల విసి యువరాజ్ మాట్లాడుతు వాతావరణ శాస్త్రాలు, ఉపగ్రహ కమ్యూనికేషన్, వాతావరణ అంచనా, అంతరిక్ష సాంకేతిక అనువర్తనాల్లో అత్యాధునిక పరిశోధనలపై విద్యార్థులు తెలుసుకున్నారని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం, ప్రాజెక్ట్ అభివృద్ధి విధానాలు, పరిశ్రమలో ఉపయోగించే ఆధునిక సాఫ్ట్‌వేర్ టూల్స్, నెట్‌వర్క్ సెక్యూరిటీ, డేటా మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై నేరుగా విద్యార్థులు అవగాహన పొందారని చెప్పారు. ఈ పారిశ్రామిక బహిర్గతం విద్యార్థులకు పుస్తక పఠనం, ఆచరణాత్మక అనువర్తనాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి వీలు కల్పించిందని చెప్పారు. విద్యార్థులను పరిశోధన, ఆవిష్కరణ, సైన్స్, టెక్నాలజీలో భవిష్యత్తు కెరీర్‌లకు సిద్ధం చేసేల తీర్చడానికి ఇది ఒక మంచి అవకాశం అని ఫాకల్టీ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.నిత్య అన్నారు.

మెగా జాబ్‌మేళా పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి- రాయచోటి

రాష్ట్ర ప్రభుత్వం ఎపి స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కాలేజీలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ జాబ్‌మేళాలో దాదాపుగా 25 కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. జిల్లాలోని ఆసక్తి కల్గిన యువతీ యువకులు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు https://jobmela. mep-maap.com లింక్‌ను రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 7901610271, 7901610276, 790161032లలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మీదేవి, రాయచోటి, మదనపల్లె, రాజంపేట మెప్మా సిబ్బంది, జిల్లా ఐబి స్పెషలిస్ట్ నాగరాజు పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నిశాంత్ కుమార్

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

మాట్లాడుతున్న భారతి

ప్రజాశక్తి-వాల్మీకిపురం : వాల్మీకిపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కలికిరి, గుర్రంకొండ, వాల్మీకిపురం మండలాల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక సిడిపిఒ భారతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన అభ్యర్థులు ఈ నెల 29వ తేది నుండి డిసెంబరు 7వ తేది సాయంత్రం 5గంటలలోపు దరఖాస్తులు వాల్మీకిపురం ఐసిడిఎస్ కార్యాలయం నందు అందజేయాలని సూచించారు. వాల్మీకిపురం మండలంలోని వాల్మీకిపురం 1, దిగువ బూడిదవేడు, గంగాదొడ్డి, కలికిరి మండలం నగరిపల్లి, గుర్రంకొండ మండలం ఎల్లుట్ల, డి.తొట్లివారిపల్లి, గుర్రంకొండ 3 హెల్పరు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. విద్యార్హత మార్కులిస్టు, టిసి, కుల, నివాస ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, కలర్ ఫొటోతో తమ కార్యాలయంలోసంప్రదించాలని కోరారు.

ఉప సర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం

ఉప సర్పంచ్‌పై వార్డు సభ్యుల అవిశ్వాస తీర్మానాన్ని పర్యవేక్షిస్తున్న సబ్ కలెక్టర్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : కురవంక ఉపసర్పంచ్ బైగారి భారతి నాయుడిపై శుక్రవారం అవిశ్వాస తీర్మానం పెట్టారు. పదిమంది వార్డు సభ్యులు ఉపసర్పంచ్ భారతిపై వ్యతిరేకంగా ఓట్లు వేశారు. సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి ఈ అవి శ్వాస తీర్మానాన్ని పర్యవేక్షించారు. పంచాయతీ సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరుకాని కారణంగా ఉప సర్పంచిపై అవిశ్వాస తీర్మానం పెట్టినట్లు వార్డు సభ్యులు సబ్ కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ కురవంక ఉపసర్పంచ్ అవిశ్వాస తీర్మానం నివేది కను కలెక్టరుకు పంపిస్తున్నట్లు తెలిపారు. దీంతో ఉపసర్పంచ్ భారతిని తొలగింపు దాదాపు ఖరారు అయ్యింది. త్వరలోనే వార్డు సభ్యుల సమ క్షంలో నూతన ఉప సర్పంచిని ఎన్నుకుంటారని సర్పంచ్ చలపతి తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ తాజ్ మస్రూర్, డిఎల్‌పిఒ నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు పవన్ కుమార్, గిరిధర్, సర్పంచ్ పసుపులేటి చలపతి, వార్డు సభ్యులు కృష్ణమూర్తి, షాజహాన్ బాషా, చంద్రకళ, గుల్జార్, అనిత, శ్రీనివాసులు, చంద్రిక, గులాబ్ జాన్, నాగరాజ పాల్గొన్నారు.

వేధింపులు భరించలేక రాజీనామా చేశా : భారతి

కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి చేసిన అవినీతి అక్రమాలను ప్రశ్నించినందుకే వార్డు మెంబర్లను పోగేసుకుని తనపై అవిశ్వాస తీర్మానం పెట్టారని కురువంక ఉప సర్పంచ్ బైగారి భారతి నాయుడు ఆరోపించారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కురవంక టిడిపి ఇన్‌ఛార్జి వినోద్, టిడిపి నాయకులు రాజానాయుడు, జనసేన నాయకులు చందుతో కలిసి ఆమె మాట్లాడుతూ తాను ఇండిపెండెంట్ అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో 4వవార్డు మెంబర్‌గా గెలుపొందానన్నారు. తమ కుటుంబం ఎప్పటినుంచో టిడిపిలో ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపిలో ఉన్న సర్పంచ్ పసుపులేటి చలపతి తనపై వేధింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. పంచాయతీలో నియమ నిబంధనలకు తిలోదకాలిస్తూ సుమారు రూ.2 నుంచి రూ.3 కోట్ల వరకు నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. మట్టి రోడ్లలో గుంతలు పూడ్చేందుకు రూ.4.5 లక్షలు డ్రా చేశారని, వర్క్ కమిటీకి సంబంధం లేని వారి ఖాతాలలో డబ్బులు ఎలా జమ చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఒకరి ఖాతాలో రూ. 4.80 లక్షలు, మరొకరి ఖాతాలో రూ.3 లక్షలు జమ చేశారన్నారు. వీటన్నిటిని తాను ప్రశ్నించడంతో తనను క్షోభకు గురిచేసి, పథకం ప్రకారం తనను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలోని వార్డు మెంబర్లను పోగేసుకుని, వారిని ప్రలోభాలకు గురిచేసి, తన వైపు తిప్పుకొని వారితో బలవంతంగా తనపై అవిశ్వాస తీర్మానం పెట్టించారని కన్నీటి పర్యంతమయ్యారు. తనకు ఎలాంటి బాధ లేదని, వారి వేధింపులు, దౌర్జన్యాలు భరించలేక తాను వారం రోజుల కిందట రాజీనామా చేశానని పేర్కొన్నారు. సర్పంచ్ చలపతి, అతని అనుచరుల పట్ల తనకు ప్రాణహాని ఉందని, వారి భయంతో తాను ఇంటికి, గేట్‌కు తాళం వేసుకొని, లోపల ఉండాల్సిన దుస్థితి నెలకొందన్నారు. తమ కుటుంబ సభ్యులందరూ ఎప్పటి నుంచో టిడిపి పార్టీ కార్యకర్తలమని, కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా తనపై ఒక మహిళ అని కూడా చూడకుండా వైసిపి నాయకుడైన పసుపులేటి చలపతి, అతను అనుచరులు తనను వేధింపులకు గురి చేస్తున్నారని, తనకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని, ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తనకు అండగా నిలవాలని కోరారు. సర్పంచి అవినీతి అక్రమాలపై రాజీలేని పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఉప సర్పంచ్ భారతి

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో చమర్తి ప్రజాదర్బార్ నిర్వహించి నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల నుంచి దాదాపు 60కి పైగా అర్జీలను ఆయన స్వీకరించారు. ఒంటిమిట్ట మండలానికి చెందిన పెన్న పేరూరు, మంటపంపల్లె గ్రామస్తులు, వైసిపి నాయకుల చెర నుంచి తమ భూములు తమకు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. అన్నదాత సుఖీభవ డబ్బులు కూడా తమకే అందుతున్నప్పటికీ భూముల్లోకి తమను వైసిపి నాయకులు పోనివ్వకుండా అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజంపేట ప్రాంతానికి చెందిన వరదయ్యగారి పల్లె గ్రామస్తులు భూ సమస్యలపై అర్జీలు అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా వైసిపి నాయకుల భూ ఆక్రమణలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేస్తానని చమర్తి జగన్ మోహన్ రాజు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మేడికొండ రవికుమార్ నాయుడు, పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, నందలూరు మండల పార్టీ అధ్యక్షులు జంగంశెట్టి సుబ్బయ్య, సిద్ధవటం మండల అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, రాజంపేట మండల ప్రధాన కార్యదర్శి జీ.వీ సుబ్బరాజు పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న జగన్‌మోహన్‌రాజు

మాట్లాడుతున్న టిడిపి అధ్యక్షుడు షాబుద్దీన్

ఘనంగా రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కలికిరి

కలికిరిలో ఘనంగా రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి హ్యాండ్ బాగ్ పోటీలు టిడిపి మండల అధ్యక్షుడు షాబుద్దీన్, ఎంపిటిసి రెడ్డివారి గాయత్రి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలు కలికిరిలో నిర్వహించడం అభినందించదగ్గ విషయమని, ఈ అవకాశాన్ని విద్యార్థులు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నటరాజన్ మాట్లాడుతూ ఈరోజు నుంచి 30వ తేదీ వరకు మూడు రోజులపాటు ఈ పోటీలు జరుగుతాయని విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిడి చిన్నప్ప, జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి ఝాన్సీ రాణి, పంచాయతీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ప్రతివర్ యోగేష్‌రెడ్డి, మంచూర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ప్రకాష్, రిటైర్డ్ ఎంఇఒ ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-నందలూరు

ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కడప రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా సరైన పత్రాలను కలిగి ఉండాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని తెలిపారు. అధికలోడు కలిగి ఉన్నరాదని అన్నారు. మైనర్లకు వాహనాలు నడపడం నేరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పక పాటించాలని తెలిపారు. సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

పాము కాటుకు గురైన రైతు

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

రైతును పాటు కాటేయడంతో అతని పరిస్థితి విషమంగా మారింది. బాధితుడి కుటుంబ సభ్యులు వివరాల మేరకు. మండలంలోని రంగ సముద్రం పంచాయతీ, బొంతవారిపల్లికి చెందిన రైతు టి.రమణయ్య గ్రామ సమీపంలోని బీడు భూల్లోకి గొర్రెలను మేపుకునేందుకు వెళ్ళాడు. అక్కడ చెట్ల పొదల్లో దాగి ఉన్న పాము అతన్ని కాటేసింది. దీంతో తీవ్ర అస్వస్థతకు గురైన అతన్ని చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు మదనపల్లె ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు

ప్రజాశక్తి-రామాపురం

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వెంకట సుధాకర్‌రెడ్డి హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ హోటల్‌లో మద్యం సేవించినా, విక్రయించినా చర్యలు తప్పవని చెప్పారు. మండలంలో ఎవరైనా కొత్త వ్యక్తులు రాత్రి వేళ్లల్లో సంచరించినట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నాను. ద్విచక్ర వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ దగ్గర ఉంచుకొని హెల్మెట్ తప్ప ధరించి వాహనాన్ని నడపాలన్నారు. అవి లేకుండా వాహనని నడిపితే చట్టవరమైన చర్యలు తప్పన్నారు.

గుడిబండ సచివాలయాన్ని తనిఖీచేస్తున్న ఎంపిడిఒ భాను ప్రసాద్

ఉద్యోగులు సమయపాలన పాటించాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి- కలకడ: సచివాలయాలను పనిచేసే ఉద్యోగులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఎంపిడిఒ భానుప్రసాద్ తెలిపారు.శుక్రవారం మండలంలోని కోట గుడిబండ పంచాయతీ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.తనిఖీలలో భాగంగా సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల హాజరు, రికార్డులు పరిశీలించినట్లు తెలిపారు. ఇకెవైసి, వివిధ రకాల పనులను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి వివిధ పనుల కోసం వస్తున్న ప్రజలను మర్యాదపూర్వకంగా పలకరించి, వారి పనులను సకాలంలో పూర్తి చేసి పంపాలని సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆనందరెడ్డి, సచివాలయం గ్రామ అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు సివిల్ రైట్స్ డే సమావేశం

ప్రజాశక్తి - నిమ్మనపల్లె : మండలంలోని రాచవేటివారిపల్లె పంచాయతీ, గుడ్లవారిపల్లెలో శనివారం పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తహశీల్దార్ తపస్విని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతినెలా క్రమ పద్ధతిలో మండలంలోని ఒక గ్రామంలో పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవ సమావేశాన్ని నిర్వహిస్తూ, ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తూ వస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. అన్ని శాఖల మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధించిన సంఘాల నాయకులు సమావేశానికి తప్పక హాజరు కావాలని పేర్కొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

అన్నమయ్య జిల్లా, రాయచోటి మండలం, కొత్తపల్లి ప్రాంతానికి చెందిన పఠాన్ రసూల్ ఖాన్, తండ్రి పి హస్సన్ ఖాన్‌కు చెందిన **N4041904** నెంబరు గల పాస్పోర్ట్ 20/03/2016, హైదరాబాద్ వారిచే జరిచేయబడిన పాస్పోర్ట్ పోయినది. నేను పాస్‌పోర్ట్ కాపీలు తీసుకోవడానికి జిరాక్స్ దుకాణానికి వెళ్ళినప్పుడు నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ ఎక్కడో పోగొట్టుకున్నాను ఇది నా మొదటి పాస్‌పోర్ట్ దొరికినచో తెలపగలరు. పఠాన్ రసూల్ ఖాన్,తండ్రి పి హస్సన్ ఖాన్,ఇంటి నెంబర్ 20/145,రాయచోటి మండలం అన్నమయ్య జిల్లా. సెల్ 6303205135.

పట్టాదారు పాస్ పుస్తకం పోయినది

అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు మండలం, వెంకట రెడ్డి పల్లె పోస్ట్, వెంకటరెడ్డి పల్లె రాచపల్లి గ్రామం కు చెందిన అడ్లూరు సీతమ్మ W/O Late అడ్లూరు వెంకట్రాజు అను పట్టాదారు పాసు పుస్తకం పట్టా నెంబర్ 975, సర్వే నంబర్ 2235,2721-1,2721-2,2723-2 గల పట్టాదారు పాస్ పుస్తకం 26.11. 2025వ తేదీన మా సొంత గ్రామం వెంకటరెడ్డి పల్లె రాచపల్లి నుండి రైల్వే కోడూరు కు బైక్ పై జిరాక్స్ కోసం ప్రయాణిస్తున్న సమయంలో నా పట్టాదారు పాసు పుస్తకం పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినచో కింది నెంబర్కు సమాచారం అందించగలరని మనవి ఫోన్ నెంబర్ 705567088

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: LAKKIREDDIPALLI

E.P. No. 06 /2018

O.S.No. 10 /2007

K. Yugandar Reddy, s/o Gangi Reddy, Residing at Gotlamitta, village, of Chakrayapeta Mandal, Kadapa district. **...Petitioner/DHR**

Vs

K. Lakshmidevi, w/o Late Bhaskar Reddy, Residing at Gotlamitta, village, of Chakrayapeta Mandal, Kadapa district.

... Respondent/JDR

ORDER 21 RULE 54 CPC NOTICES TO RESPONDENT/JDR.

Please take notice that the above EP filed against you for sale of the property. The said EP is posted for your appearance on 03-12-2025 at 10-30 AM. On that day you should appear before the Hon'ble court and file your objections if any, if you did not appear on that day, the above E.P will decide in your absence as set exparte.

V.BALAJI REDDY, B.A., B.L.

Advocate for Petitioner/DHR.

LAKKIREDDIPALLI

క్రీడలతోనే మానసిక ఉల్లాసం : డిఇఒ

విద్యార్థిని అభినందిస్తున్న డిఇఒ సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి - రాయచోటి

క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు మంచి ఆరోగ్యం చేకూరుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి కె.సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం జిల్లా పరిషత్ హై స్కూల్, నేతాజీ క్రీడా ప్రాంగణంలో జిల్లా సమ్మిళిత విద్య సమన్వయ కర్త జనార్ధన్ ఆధ్వర్యంలో, జిల్లా పారా ఒలింపిక్స్ అసోసియేషన్ సౌజన్యంతో 13 ఏళ్ల వయస్సు నుంచి 20 సంవత్సరాల వరకు వికలాంగుల పిల్లలకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో 30 మండలాల నుంచి దాదాపు 150 మంది పిల్లలు హాజరయ్యారు. పరుగు, షాట్ పుట్, జావలిన్ త్రో, లాంగ్ జంప్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రథమ , ద్వితీయ స్థానాలు నిలిచిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సమ్మిళిత విద్య సమన్వయకర్త జనార్దన్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో గెలుపొందిన వికలాంగుల పిల్లలకు మరింత శిక్షణ ఇచ్చి త్వరలో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పారా ఒలంపిక్స్ అసోసి యేషన్ చైర్మన్ శ్రీనివాసులు, కడప చైర్మన్ దామోదర్ రెడ్డి, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ జిల్లా జనరల్ సెక్రెటరీ కె. వీరాంజనేయులు, జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, త్రివేణి వ్యాయామ ఉపాధ్యాయులు నరసరాజు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడల్లో రాణించిన దిలీప్ కుమార్



ప్రశంసాపత్రం అందుకుంటున్న దిలీప్

కలకడ: క్రీడలతోనే మానసిక ఉల్లాసం పొందుతారని దివ్యంగా పిల్లల ఉపాధ్యాయురాలు లక్ష్మీన రసమ్మ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన రాయచోటిలో నిర్వహించిన క్రీడలలో కలకడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న దిలీప్ కుమార్ మొదటి స్థానంలో గెలుపొందినట్లు తెలిపారు. శుక్రవారం జిల్లా పరిషత్ హై స్కూల్, నేతాజీ క్రీడా ప్రాంగణంలో జిల్లా సమ్మిళిత విద్య సమన్వయ కర్త జనార్ధన్ ఆధ్వర్యంలో, జిల్లా పారా ఒలింపిక్స్ అసోసియేషన్ సౌజన్యంతో 13 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వరకు దివ్యాంగ పిల్లలకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో 30 మండలాల నుంచి దాదాపు 150 మంది దివ్యాంగ పిల్లలు పాల్గొన్నారు. పరుగు, షాట్ పుట్, జావలిన్ త్రో, లాంగ్ జంప్ పోటీలు నిర్వహించారు. అయితే కలకడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న దిలీప్ కుమార్ 200 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం సాధించినట్లు తెలిపారు. గెలుపొందిన దిలీప్ కుమార్ కు ప్రశంస మాత్రం బహుమతులు ప్రధానం చేసినట్లు తెలిపారు.పరుగు పందెంలో గెలుపొందిన దిలీప్ కుమార్‌ను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందించారు.

పారిశుధ్యం లోపిస్తే కఠిన చర్యలు : ఎంపిపి

మాట్లాడుతున్న ఎంపిపి విజయలక్ష్మి

ప్రజాశక్తి-రామాపురం

గ్రామాలలో పారిశుధ్యం లోపించకుండా జాగ్రత్తలు వహించాలని ఎంపిపి విజయలక్ష్మి, ఎంపిడిఒ జాషువా పేర్కొన్నారు. స్థానిక సభాభవనంలో శుక్రవారం ఎంపిపి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో వచ్చిన తుపాన్ వల్ల పారిశుధ్యం లోపించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం మళ్లీ తుపాన్ ఉన్నందున పారిశుధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలని, లేకపోతే అంటువ్యాధులు ప్రబలే ప్రమాదముందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, గ్రామ స్థాయి అధికారులు పారిశుధ్యం పట్ల జాగ్రత్త వహించాలని చెప్పారు. డ్రెయినేజీ నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వీధులను శుభ్రంగా ఉంచి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు. నీటి గుంతల్లో దోమలు వృద్ధి చెందకుండా అబిట్, వేస్ట్ ఆయిల్ పిచికారి చేయించాలని సూచించారు. ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర-2047 కార్యక్రమాన్ని గ్రామాలలో నిర్వహించాలన్నారు. గ్రామాల్లోని డంపింగ్‌యాడ్‌ను ఆదాయ వనరుగా మార్చుకుని ఉపయోగించుకోవాలని సూచించారు. సమావేశంలో హాజరైన అన్ని శాఖల అధికారులు తమ నివేదికలను వినిపించారు. సమావేశంలో జడ్‌పిటిసి మాసన వెంకటరమణ, మండల ఉపాధ్యక్షులు నాగరాణి, రవిశంకర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, ఐసిడిఎస్ సిడిపిఒ జహరాభి, ట్రైనీ ఎస్ఐ, సుస్మిత, మండల స్థాయి అధికారులు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం : బిటిఎ

ప్రజాశక్తి - రాయచోటి అర్బన్

పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆర్. రవిశంకర్ అన్నారు. శుక్రవారం డైట్ పాఠ శాల ఆవరణంలో బిటిఎ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాటం చేయాలన్నారు. రాష్ట్రంలో పాలకులు మారుతున్నారే కాని పాలనా విధానాలలో ఏమాత్రం మార్పులేదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పాలకులు పూర్తిగా నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారంటూ విమర్శించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో బిటిఎ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. **జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక..** నూతన కార్యవర్గం అధ్యక్షుడుగా పల్లం రామచంద్ర, ప్రధాన కార్యదర్శిగా గోపాల్‌దాస్ రాజశేఖర్, ఆర్థిక కార్యదర్శిగా సి.వి.రమణ, అసోసియేట్ అధ్యక్షుడుగా ఎ.వి.రమణ, ఉపాధ్యక్షుడుగా గణేష్‌భూపతి, బాలిపోగు రెడ్డెయ్య, సిద్దయ్య రవిశంకర్, చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శిగా పఠాన్ హబీబుల్లా, కార్యదర్శులుగా అశోక్, వెంకటేశ్వర్లు, రామక్రిష్ణ, రాజయ్య, సత్యమయ్య, తేజశ్వి, క్రాంతికుమార్ ను ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిలర్లుగా పి.వి.రమణ, ఎస్.వి.రమణ, చంద్రయ్యలతో పాటు రాష్ట్ర కౌన్సిలర్లుగా ఆర్.రవిశంకర్, అబ్దుల్‌రజాక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నూతనంగా ఎంపికైన బిటిఎ జిల్లా కార్యవర్గ సభ్యులు

అచ్చెన్నాయుడును కలిసిన మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

ఆంధ్రప్రదేశ్ అమరావతి సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడును రవాణా, క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రాయచోటి ప్రాంతంలోని వ్యవసాయ రంగం అభివృద్ధి, హార్టికల్చర్ విస్తరణ, లైవ్ స్టాక్ రంగం పురోగతి కోసం చేపట్టాల్సిన చర్యలపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేకంగా చర్చించారు. అదేవిధంగా వ్యవసాయ రంగం, రవాణా వ్యవస్థకు సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై రైతులకు మెరుగైన సదుపాయాలు, రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉండేలా పరస్పర శాఖల సమన్వయం అవసరమని ఇద్దరూ అభిప్రాయపడ్డారు.

ఎపిసిగా డాక్టర్ అనురాధ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- రాయచోటి

జిల్లా సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్‌గా డాక్టర్ నున్నె అనురాధ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె తిరుపతి పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం, విద్యా విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తూ, ఇటీవలే ఎపిసిగా నియమితులయ్యారు. ముందుగా ఆమె సమగ్ర శిక్షా చైర్మన్, కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను కలిశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఐదేళ్ల పాటు పాఠశాల బోధనానుభవం ఉన్న రీత్యా, క్షేత్ర స్థాయిలో పాఠశాలల మీద అవగాహన ఉందన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మీద ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా, జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌పిని కలిసిన రూరల్ సిఐ

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్

ఎస్‌పి ధీరజ్ కునుబిల్లిని శుక్రవారం మదనపల్లి రూరల్ సర్కిల్ సిఐ రవినాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల జిల్లా వ్యాప్తంగా బదిలీల అనంతరం విధుల్లో చేరిన కొత్త సిఐలు రాయచోటి ఎస్‌పి కార్యాలయానికి వెళ్లి ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్ప గుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సిఐలను ఉద్దేశించి ఎస్‌పి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించాలని ఆదేశించారు.

పర్యాటక రంగంలో సరికొత్త అధ్యాయం : మెప్మా పీడీ

ప్రజాశక్తి - రాయచోటి అర్బన్

పర్యాటక రంగంలో సరికొత్త అధ్యాయం హూంస్టే విధానం అమలు అని మెప్మా పీడీ లక్ష్మీదేవి, పర్యారంగం జిల్లా అధికారి నాగభూషణం పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని మెప్మా కార్యాలయంలో హూంస్టే విధానం అమలుపై మెప్మా ఉద్యోగులు, సిబ్బందికి అవగాహన సదస్సును ర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యాటక రంగాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు హోస్టే విధానం ప్రవేశపెడుతోందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఐబి అధికారి నాగరాజు, జిల్లాలో మూడు మున్సిపాల్టీల మెప్మా ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర బిసి వార్డెన్ల సంఘం అధ్యక్షులుగా మనోహర్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి అర్బన్ : ఎపి రాష్ట్రం బిసి సంక్షేమ వసతి గృహాల సంక్షేమాధికారిగా రాయచోటికి చెందిన ఎం.ఆర్.మనోహర్‌రెడ్డి ఎన్నికయ్యారు. రాజధాని అమరావతిలో ఎపి ఎన్‌జిఒ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఈనెల 19న నిర్వహించిన సమావేశంలో ఆయన రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మనోహర్‌రెడ్డి గతంలో పలు పర్యాయాలు రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారు. రాష్ట్రంలోని వసతి గృహ సంక్షేమాధికారుల సమస్యలను ఎప్పటికప్పుడూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు. బిసి వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థులకు అనేక రకాలుగా తోడ్పడ్డారు. మనోహర్‌రెడ్డి పనితీరును పరిగణలోకి తీసుకున్న రాష్ట్రంలోని వసతిగృహ అధికారులు ఆయన్ను మరోమారు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా తనపై నమ్మకంతో మరోమారు తనను రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నుకున్న వసతి గృహ సంక్షేమాధికారులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సేవారత్న అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి-మదనపల్లె టౌన్: ఢిల్లీలో సేవారత్న అవార్డు అందుకున్న వెలుగు ఉదయ మోహన్‌రెడ్డికి శుక్రవారం మదనపల్లి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కనుగొండ మద్దిరెడ్డి మాట్లాడుతూ చాలా ఏళ్లుగా బధిరులకు, వికలాంగులకు, వృద్ధ మహిళలకు సేవలు అందిస్తున్న ఉదయమోహన్‌రెడ్డి సేవారత్న అవార్డు అందుకోవడం చాలా సంతోషమన్నారు. ప్రధాన కార్యదర్శి కంభం నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ ఉదయ మోహన్‌రెడ్డి మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జి.దేవేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, కోశాధికారి ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, ఉదయారెడ్డి, కార్యవర్గ సభ్యులు పి.రామమోహన్ రెడ్డి, టి.రాజారెడ్డి, డి.మల్‌రెడ్డి, విజయ్ కుమార్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే చొరవతోనే పీలేరు రెవెన్యూ డివిజన్

ప్రజాశక్తి-పీలేరు: పీలేరు ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవతోనే పీలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు సాధ్యమైతోందని సింగల్ విండో అధ్యక్షులు ఎల్లల రెడ్డప్పరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక సింగల్ విండో కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా మదనపల్లి జిల్లాతో పాటు పీలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటులోనూ ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపి హామీ నెరవేర్చారని అన్నారు. పీలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజల భవిష్యత్ ఉజ్వలంగా మారనుందని చెప్పారు. అలాగే అభివృద్ధిలో పీలేరు ఇక ముందుకు దూసుకు పోనుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు నాగప్పగారి బొజ్జా రెడ్డి, పుల్లయ్య, అమానుల్లా, జి.కిషోర్ నాయుడు, వరంపాటి బాబు రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, కె.వెంకటరమణారెడ్డి, చంద్రయ్య, అబ్బారపు శ్రీనివాసులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ మూడో రోజులో భాగంగా పంచాలమర్రి, మేకలవారిపల్లిలో పరిసరాల పరిశుభ్రత, అంటువ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించామని కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చంద్రశేఖర్, 50 మంది విద్యార్థులు ర్యాలీగా వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారని చెప్పారు. పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాజ్యాంగం దేశానికి పవిత్ర గ్రంథం

ప్రజాశక్తి - రైల్వేకోడూరు : భారత రాజ్యాంగం అతిపెద్ద ప్రజాస్వామ్యమని ఆర్.రాచపల్లె ఉపాధ్యాయురాలు తలపల రేవతి అన్నారు. మండల పరిధిలోని ఆర్.రాచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలలో శుక్రవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌరులలో రాజ్యాంగ విలువలను ప్రోత్సహించడానికే రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. 1949 నవంబర్ నెలలో భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించారని, ఇది 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులతో ప్రార్థనా సమయంలో రాజ్యాంగ పీఠికను చదివించారు. రాజ్యాంగ దినోత్సవంకు సంబంధించి జిల్లా, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు చిత్రలేఖనం పోటీలను ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ, గెలిచిన అభ్యర్థుల ప్రకటన, మాక్ అసెంబ్లీ, నిర్వహించారు. గెలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

టిడిపి మండల కో-క్లస్టర్ ఇన్‌ఛార్జిగా యనాది

యానాదిని అభినందిస్తున్న చమర్తి

ప్రజాశక్తి - నందలూరు : టిడిపి మండల కో- క్లస్టర్ ఇన్‌ఛార్జిగా తనను నియమించినందుకు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుకు, మండలంలోని ముఖ్య నాయకులకు చుక్కా యానాది ధన్యవాదాలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో టిడిపి అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని కార్యకర్తలకు అందుబాటులో ఉండి కార్యకర్తల సమస్యలపై పరిష్కారం కోసం కృషి చేస్తాన న్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తా నని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని, వాటిని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరే విధంగా చేస్తామన్నారు. మండల అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికను రూపొందించి రానున్న రోజుల్లో మండల అభివృద్ధిలో ముందుండే విధంగా తమ వంతు కృషి చేస్తానని అన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నందలూరు మండలంలో అన్ని స్థానాలు కైవసం చేసుకునే విధంగా ఇప్పటినుండే ప్రణాళికలను రూపొందిస్తామని తెలియజేశారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి- కలకడ

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. .మండలంలోని కలకడ కొత్తపల్లెకు చెందిన ఇందల రాంబాబు కుమారుడు ఇందల రవీంద్ర(21) తన అత్త కుమారుడు రూపేష్‌తో కలిసి ద్విచక్ర వాహనంలో వారి గ్రామానికి సమీపంలో ఉన్న గోపాలపురంలో నిత్యావసర సరుకులు కోసం బయలుదేరినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనంలో పోతున్న వీరిని బొలెరో వాహనం ఢీకొన్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో రవీంద్రకు బలమైన రక్త గాయాలయ్యాయి. మరో వ్యక్తి రూపేష్‌కు బలమైన రక్త గాయాలైనట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే వారి ఇరువురిని వైద్య సేవల నిమిత్తం పీలేరుకు తరలించి, అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం రవీంద్రను మారుతి ప్రైవేట్ వైద్యశాలకు, రూపేష్‌ను రమాదేవి వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించినట్టు తెలిపారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ రవీంద్ర మృతి చెందినట్లు తెలిపారు. రూపేష్ మాత్రం కోమాలో ఉన్నట్లు తెలిపారు. ఇతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.శుక్రవారం మృతి చెందిన రవీంద్రకు పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.ఈ మేరకు మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ షేక్ అబ్దుల్ ముజీద్ తెలిపారు.

విద్యుదాఘాతంతో యువకుడికి గాయాలు

ప్రజాశక్తి-కలికిరి

విద్యుత్ ఘాతంతో యువకునికి గాయాలైన సంఘటన కలికిరి మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు మండలంలోని మరికుంటపల్లి పంచాయతీ మర్రికుంటపల్లి గ్రామానికి చెందిన ఏ వీరభద్రయ్య కుమారుడు నాగార్జున కూలి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఈ క్రమంలో మర్రికుంటపల్లికి చెందిన పి సిద్దయ్య నూతన గృహప్రవేశం సందర్భంగా వారి ఇంటికి పందిరి వేయడానికి కూలి పని నిమిత్తం వెళ్లి పందిరి పనులు చూస్తుండగా ఇంటి పైనే ఐదారు అడుగుల ఎత్తులోనే 11 కెవి విద్యుత్తు వైర్లు ఉండడంతో షాక్ గురై కింద పడిపోయాడు. వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం తిరుపతి ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఇంటి యజమాని సిద్దయ్య, గ్రామస్తులు నెల రోజులు ముందే విద్యుత్ అధికారులు దగ్గరికి వెళ్లి 11 కెవి లైన్ ఇండ్లకు దూరంగా మార్చాలని పలుమార్లు విన్నవించుకున్నా అధికారులు పట్టించుకోలేదని ఇప్పుడు జరిగిన ప్రమాదం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే జరిగిందని గ్రామస్తులు కలికిరి పోలీస్ స్టేషన్లో విద్యుత్ అధికారులపై ఫిర్యాదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో మరో యువకుడికి...

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన శుక్రవారం పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బెంగుళూరు రోడ్డు, నక్కలదిన్నె తండాకు చెందిన కుల్లా నాయక్ ద్విచక్రవాహనంలో సొంత పనిమీద నిమ్మనపల్లి రోడ్డు సర్కిల్ వద్దకు వెళ్లాడు. అక్కడ టాటా ఏస్ వాహనం వేగంగా వచ్చి బైకును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కుల్లానాయక్ కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే బాధితున్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆస్పత్రిలో చేర్చి చికిత్సలు అందిస్తున్నారు.

కారు ఢీకొని రైతుకూ..

కారు ఢీకొని రైతు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన శుక్రవారం మదనపల్లె మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. నిమ్మనపల్లికు చెందిన రైతు రమేష్ ఆరోగ్యం బాగా లేకపోవడంతో చికిత్స చేయించుకోవడానికి ద్విచక్రవాహనంలో మదనపల్లికి బయలుదేరాడు. మార్గమధ్యంలోని మదనపల్లి సమీపంలో రైతు రమేష్ బైకును కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధిత రైతును స్థానికులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. రూరల్ పోలీసులు విచారిస్తున్నారు.

తల్లీ, కుమారుడిపై దాడి

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

బాకీ సొమ్ము అడిగిన తల్లి, కుమారుడిపై ప్రత్యర్థులు మూకుమ్మడిగా దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ సంఘటన శుక్రవారం మదనపల్లె మండలంలో చోటు చేసుకుంది. తాలూకా పోలీసుల కథనం మేరకు.. వలసపల్లి గ్రామం వీరబల్లికాలనీకి చెందిన రవీంద్ర భార్య నీలావతి అదే గ్రామానికి చెందిన శంకర్‌కు రూ.30 వేలు అప్పుగా ఇచ్చింది. ఏడాదిన్నర గడుస్తున్నా అసలు, వడ్డీ ఇవ్వకపోవడంతో ఆమె తన కుమారుడు పురుషోత్తంతో వెళ్లి ఇచ్చిన డబ్బు చెల్లించాలని గట్టిగా నిలదీసింది. దీంతో శంకర్ అతని కుటుంబ సభ్యులు కలిసి మూకుమ్మడిగా తల్లీ, కుమారుడిపై దాడి చేసి గాయపరిచారు. స్థానికులు అడ్డుకుని గాయపడిన నీలావతి, పురుషోత్తం లను మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తాలూకా పోలీసులు విచారణ చేస్తున్నారు.